

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 20 జూన్ 2026 పేజీలు : 04


# 'ప్రజా దర్బార్' సమస్యల పరిష్కారానికి కృషి

### -రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ -క్యాంపు కార్యాలయంలో ఆర్జీల నిర్వహణ



ప్రజలతో సమస్యలు తెలుసుకొంటున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త**

ప్రజా దర్బార్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తూ అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# రెండేళ్లలో చంద్రబాబు చేసింది సుపరిపాలన

### గత ఐదేళ్లలో జగన్ ది అరాచక పాలన

### విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం ఘనంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకులు హాజరై విజయోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అవినీతి, ప్రజాధన దుర్వినియోగం జరిగాయని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేత, రుషికొండ నిర్మాణం, ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడం, ల్యాండ్ టైటిలింగ్ చట్టం, మద్యం విధానం వంటి అంశాలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, పుట్టపర్తి నియోజకవర్గంలో భారీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు, డేటా సెంటర్లు, సోలార్ పార్కులు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. పెన్షన్ల పెంపు, రైతులకు ఖిఅన్నదాత సుఖీభవఖి, మహిళలకు ఖితల్లికి వందనంఖి వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతోందని తెలిపారు. నియోజకవర్గంలో రహదారులు, చెరువులు, హెచ్ఎన్ఎస్ఎస్ ఆధునికీకరణ, సోలార్ ప్రాజెక్టులు వంటి అభివృద్ధి పనులకు భారీ నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈనెల 25 నుంచి 45 రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, బీజేపీ నాయకులు సుదర్శన్, యువతేజ, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన కూటమి కార్యకర్తలు

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ సక్సెస్

- ఉమ్మడి జిల్లా నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా దాకా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి టి.జీ భరత్
- ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తాం..
- రూ.40 వేల కోట్లతో సీమ ఇరిగేషన్ ప్రాజెక్టు హార్టికల్చర్ హబ్ మీద రాబోయే మూడేళ్లలో ఖర్చు పెట్టబోతున్నాం..
- తుంగభద్ర డ్యాం మొత్తం గేట్లన్నీ కూడా ఒకే సీజన్ లో నాలుగు నెలల్లో మార్చాం..
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



సభా వేదికపై ఆసీనులైన మంత్రులు, ఎమ్మెల్యేలు





సభలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్ , వేదికపై మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం క్రైమ్ జూన్ 19 ప్రభాత వార్త**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం అనంతపురంలోని నీలం రాజశేఖరరెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన విజయోత్సవ సభ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి టి.జీ భరత్, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పీఎం సూర్యఘర్, జలధార, స్కిల్ డెవలప్మెంట్, హెచ్ఎన్ఎస్ఎస్, మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్, అన్నా క్యాంటీన్, దీపం2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, పెన్షన్స్, స్త్రీశక్తి, తదితర పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. జిల్లా ఇంచార్జి మంత్రి టి.జీ భరత్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. డిఫెన్స్, ఆటోమోటివ్, సోలార్ కి సంబంధించిన మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు వచ్చేదానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో సరళ ఏవియేషన్ దాదాపు రూ.330 కోట్లతో ఏర్పాటు చేసే పరిశ్రమకు ఎస్.ఐ.పి.బి లో క్లియర్ అయిందన్నారు. కళ్యాణదుర్గం పరిధిలోని తిమ్మసముద్రంలో అది వస్తుందన్నారు. పుట్టపర్తిలో అంకా ప్రాజెక్ట్ దాదాపు కొన్ని ఏళ్ళలో లక్ష కోట్లు పైన పెట్టుబడులు వస్తుందని, వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కూటమి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు రెండేళ్ల కార్యక్రమాలు ప్రతి ఇంటికి తట్టి ఒక ఐదు నిమిషాలన్నా కేటాయించి వారికి వివరించాలన్నారు. ఎస్.ఐ.ఆర్ కూడా ఎంతో ముఖ్యమని, ఇందులో డూప్లికేట్స్, డెత్ లు ఇవన్నీ కూడా గుర్తించి దొంగ ఓట్లు ఉన్నవన్నీ తీయడం అనేది మన బాధ్యత అన్నారు. వెస్ట్ బెంగాల్ లో దాదాపు 75 లక్షల ఓట్లు తీసేయడం జరిగిందన్నారు. అవన్నీ కూడా దొంగ ఓట్లు తీసేసిన తర్వాతే కరెక్ట్ ఓట్లు పెట్టిన తర్వాతనే అక్కడ బిజెపి రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం 20 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు లక్ష్య సాధనగా మంత్రి లోకేష్ కూడా చాలా కష్టపడుతున్నారన్నారు. వన్ ఆఫ్ ది టాప్ స్టేట్స్ ఉండాలని, కుప్పం నియోజకవర్గం బాగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మేము రాజకీయాల్లో వచ్చామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గత ఎన్నికల్లో మాదిరిగా ఘన విజయాన్ని వచ్చేలా చూడాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఐదేళ్లు పోరాడితే ఇవాళ రెండేళ్ల నమ్మకాన్ని సాధించుకున్నామన్నారు. ప్రజలు మనకు ఓట్లు వేశారని, అందరికీ పని చేయాలని, కానీ ముందు కష్టపడి పనిచేసిన వారు అయిన తర్వాతే మిగిలిన వాళ్ళకి పనులు చేద్దామన్నారు. ఈనెల 25 నుంచి 45 రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పల్లె పల్లెకీ, గడప ఇంటింటి తలుపుని తట్టి ప్రతి గుండెని పలకరించే రకంగా కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ రూపొందించారన్నారు. రాయలసీమ లిఫ్ట్ తో జిల్లాకు ఎన్ని వేల ఎకరాలకు నీళ్ల వస్తాయో, ఏ తాలూకాకు వస్తాయో చెప్పండి అని ప్రతిపక్షాన్ని మిగతా 3 లో....

# సర్ ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టండి

### జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కోరిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్



జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత,మాజీ మంత్రి శైలజానాథ్

**అనంతపురం సిటీ, జూన్ 19 : ప్రభాతవార్త**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల సమన్వయకర్త శైలజానాథ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన ˆసర్ఠ్ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలతో పాటు సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికార పార్టీకి చెందిన బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్లు)లు తమకు తెలియకుండా ఏమీ చేయకూడదని బీఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్లు)లపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. శింగనమలతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఐదు రోజులుగా వెలుగుచూసిన ఘటనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బీఎల్ఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. మ్యాపింగ్ అయిన ఓటర్లకు ప్రింటెడ్ ఫారాలు ఇవ్వకుండా అందరికీ ఒకే రకంగా ఎన్యుమరేషన్ ఫారాలు ఇస్తున్నారని తెలియజేశామన్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు అన్ మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించి వివరాలను డ్రాఫ్ట్‌లో పబ్లిష్ చేస్తారా? లేకపోతే ఇప్పుడే పబ్లిష్ చేస్తారా? ఒక వేళ ఓటర్లు డాక్యుమెంట్స్ ఇవ్వకపోతే పరిస్థితి ఏంటి అనే సందేహాలను కలెక్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. చాలా చోట్ల బీఎల్ఓలు, ఈఆర్ఓలకు ˆసర్ఠ్ ప్రక్రియపై ఇప్పటికీ అవగాహన లేకపోవడం కూడా ఇబ్బందిగా మారుతోందని అన్నారు. డబుల్, డెత్ ఓటర్లతో పాటు వలస వెళ్లిన వారికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో కలెక్టర్‌ను అడిగామని తెలిపారు. అనంతపురం నగరంలో డెత్, వలస ఓట్లు అధికంగా ఉన్నాయని చెప్పారు. అలాగే చాలా మందికి ఎన్యుమరేషన్ ఫారాలు ఎలా రాయాలో కూడా తెలియదని, ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం నుంచే ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. అధికార పార్టీకి చెందిన బీఎల్ఏలు రాకపోతే కొన్ని చోట్ల ˆసర్ఠ్ ప్రక్రియను వాయిదా వేస్తున్నారని తెలియజేశారు. సర్ఠ్ ముగిశాక ఇంకా డెత్, వలస ఓట్లు అలాగే ఉంటే ఎన్నికల సంఘం లక్ష్యం నెరవేరనట్టేనని స్పష్టం చేశారు. దీంతో రెండ్రోజుల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ ఆనంద్ హామీ ఇచ్చినట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన బీఎల్ఏలు.. బీఎల్ఓలతో పాటు ఓటర్లపై పెత్తనం చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇందుకు సంబంధించి కొన్ని సాక్ష్యాలను కలెక్టర్‌కు అందించినట్లు తెలిపారు. ˆసర్ఠ్ ప్రక్రియలో అధికార పార్టీ ప్రమేయం లేకుండా చూడాలని కోరామని, అదే సమయంలో తాము కూడా సహకరిస్తామని స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఒక ఓటరుకు రెండు, మూడు చోట్ల ఓటు హక్కు ఉండడానికి వీల్లేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో తప్పులు జరిగితే భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు.అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగించకుండా చూడాలని కోరారు.కార్యక్రమంలో వైసీపీ బూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాత్‌రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, సాకే రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి విజయోత్సవ సభ సక్సెస్

### - జెసి ప్రభాకర్ రెడ్డి హల్ చల్ - సభ నిర్వహణలో అస్తవ్యస్తం



కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్



జనం మధ్యలో కూర్చున్న తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం, జులై 19, (ప్రభాతవార్త బ్యూరో)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా అనంతపురంలో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభ సక్సెస్ అయింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు హాజరయ్యారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు పోటీపడి టిడిపి కార్యకర్తలు అభిమానులు తరలించారు. తాడపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పెద్ద ఎత్తున వాహనాలతో టిడిపి కార్యకర్తలు అభిమానులను సభకు తీసుకురావడమే కాకుండా ముందుగా వచ్చి ముందు కొడుతున్న తాడపత్రి ప్రాంతవాసులు కూర్చుండే విధంగా చేశారు. ఉరవకొండ, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ సభకు వచ్చినప్పటికీ వెనకవైపు కూర్చోవాల్సి వచ్చింది. సభా వేదిక చిన్నది కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు సభ వెలుపలే రోడ్ల పైన ఉండిపోవాల్సి వచ్చింది. సభాస్తలంలో కూర్చోనీకి స్థలం లేక రోడ్లలో నిలబడి అనేక అవస్థలకు గురయ్యారు. కనీసం సభలో తమ నేతల మాట్లాడిన ప్రసంగాలు వినేందుకు కూడా సరిగా అవకాశాలు లేక టిడిపి కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు.. పల్లెల నుంచి కష్టపడి ఇక్కడికి వస్తే ఏటికి వద్ద సరైన సౌకర్యాలు కల్పించలేదని పరుగులు టిడిపి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను కూడా సరిగా అనుమతించకుండా పోలీసులు కూడా కొన్నిచోట్ల ఇబ్బంది పెట్టినట్లు టిడిపి కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఎక్కడైనా విశాలమైన వేదికను ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని , సభ నిర్వహణ పక్క ప్రణాళిక ప్రకారం లేదని అభిప్రాయపడిన వారు ఉన్నారు. ఇదిలా ఉండగా అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యక్షతన కక్కనపల్లి రోడ్ లో రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన ఈ విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, తాడపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, బండారి శ్రావణి, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, బిజెపి నేత సంధి రెడ్డి శ్రీనివాసులు, తదితర టిడిపి, జనసేన, బిజెపి జిల్లా నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. సభ మొదట్లో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అదుర్స్ అనిపించాయి. విద్యార్థులు చేసిన వివిధ నృత్య రూపకాలు, యోగా కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. జనం మధ్యలో జేసీ ప్రభాకర్ రెడ్డి... స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభలో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. సభ ప్రారంభం కాకముందే తాడపత్రి ప్రాంతం నుంచి కార్యకర్తలు, అభిమానులతో పెద్ద ఎత్తున తరలివచ్చి సభలో జనం మధ్యలో కూర్చున్నారు. సభ ప్రారంభంలో వేదిక వేదిక పైన చిన్నారులు డాన్స్ చేస్తుంటే జేసీ ప్రభాకర్ ని కూడా జనం మధ్య కూర్చుని ఆహా భావాలు ప్రదర్శించారు. దీంతో కెమెరాలన్నీ అటువైపు తిరిగాయి. సభ లో కార్యకర్తలు అభిమానులు కేరింతలు కొట్టారు.. ఈ సమయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి చొరవ తీసుకొని జనం మధ్యలోకి వెళ్లి జేసీ ప్రభాకర్ రెడ్డికి నచ్చజెప్పి వేదిక ముందుకు తీసుకొచ్చారు.. ముఖ్యులంతా వేదికపైకి వచ్చి సభ ప్రారంభమైనప్పటికీ మళ్లీ జెసి ప్రభాకర్ రెడ్డి వేదిక పైకి రాకుండా ఉండి పోవడంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ కిందికి వెళ్లి యూసీ ప్రభాకర్ రెడ్డిని వేదిక పైకి తీసుకొచ్చారు. ఆ తర్వాత సజావుగా సాగింది.. ఈనెల 24 నుంచి 40 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల కాలంలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజెప్పాలని సభలో నేతలు పిలుపునిచ్చారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు కూటమి ప్రభుత్వ పాలన

### - హార్టికల్చర్ హబ్ ద్వారా జిల్లాకు వేల కోట్ల పెట్టుబడులు - బీటీపీ ప్రాజెక్టు పూర్తైతే రైతుల జీవితాల్లో వెలుగులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

**కళ్యాణదుర్గం, జూన్ 19 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గత ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు విశేష ప్రజాదరణ లభిస్తోందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ, వెనుకబడిన అనంతపురం జిల్లాను రాష్ట్ర అభివృద్ధి పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో జిల్లాకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని వివరించారు. అ నంతపురం జిల్లా కేవలం ఉద్యానవన పంటలకే పరిమితం కాకుండా పారిశ్రామిక రంగంలోనూ ముందంజ వేయాలని ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతుల కరువు కష్టాలను శాశ్వతంగా తొలగించేందుకు బీటీపీ (భైరవానితిప్ప ప్రాజెక్టు) కుందుర్పి బ్రాంచ్ కెనాల్ అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కాలువ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే ప్రతిపాదనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు పెరిగి రైతుల జీవనోపాధి మెరుగుపడుతుందని చెప్పారు. బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులు నిండితే కళ్యాణదుర్గం ప్రాంతంలో కరువు అనే మాటకు చోటుండదని, రైతుల ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడు తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రైతుల జీవితాల్లో వెలుగులు నింపితే ప్రతి రైతు తమ ఇళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని ఉంచుకుని కృతజ్ఞతాభావంతో గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. విజయోత్సవ సభలో పాల్గొన్న నాయకులు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రాష్ట్ర పురోగతికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# వైకల్యం శరీరానికే ప్రతిభకు కాదు

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న వీరయ్య, రమేష్, గంగప్ప తదితరులు

**హిందూపురం టౌన్ జూన్ 19 ప్రభాతవార్త**

వైకల్యం శరీరానికే కానీ ప్రతిభకు కాదు అని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య, హిందూపురం మున్సిపల్ మాజీ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ అన్నారు. హిందూపురం మండలంలోని భవిత కేంద్రం నందు శుక్రవారం హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. వివిధ మండలాలకు చెందిన అర్హులకు వినికిడి పరికరాలు 40, వీల్ చైర్లు 31, రోలేటర్లు 13, సిపి చైర్స్ 14, ట్రై సైకిల్ 01, టిఎల్ఎం కిట్స్ 57, క్రూచెస్ 05 మొత్తం 142 ఉపకరణాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఏ వీరయ్య, డి.ఈ రమేష్ కుమార్, ఎంఈఓ గంగప్ప తదితరులు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో ధైర్యంగా రాణించాలని అదేవిధంగా స్టీఫెన్ హాకింగ్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తాము దివ్యంగులమని కలత చెందాల్సిన అవసరం లేదని దేశంలో శారీరిక వైకల్యం కలిగిన వారు కూడా ఉన్నత స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈడి కోఆర్డినేటర్ పుల్లన్న, ప్రకాష్, దీక్ష కోఆర్డినేటర్ బాబా ఖాన్, భవిత లలిత, నందిని, నరసమ్మ, సమగ్ర శిక్ష సిబ్బంది లక్ష్మన్న, మంజునాథ్, గంగమ్మ, నరసింహులు, వివిధ మండలాల భవిత కేంద్రం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎండీఎస్ నమూనా సాగు ప్రారంభం



సాగు విధానాలను రైతులకు వివరిస్తున్న అధికారులు

**హిందూపురం టౌన్ జూన్ 19 ప్రభాతవార్త**

హిందూపురం మండలం చలివెందుల గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన రైతు గోపీనాథ్ పొలంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణయ్య, ఎంపీడీవో దామోదరమ్మ, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ తదితరు సీడ్ పెల్లెటిజేషన్ ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ పిఎండిఎస్ నమూనా సాగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు పొలంలో కంది, అలసంద, గోరుచిక్కుడు, అనుములు, సజ్జలు, ఆకుకూర విత్తనాలతో పాటు కూరగాయ విత్తనాలు మొదలైన వాటిని నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పిఎండిఎస్ మోడల్ చేసుకోవడం వల్ల సారవంతంగా తయారవ్వడమే కాకుండా, రైతులకు నిరంతర ఆదాయం తో పాటు భూమి మెరుగుపడుతుందని అన్నారు. ఏడాది పొడవునా పంట ఉండడం మెరుగైన మొలకెత్తడం కలుపు నివారణ, తదితర లాభాలు ఉంటాయని అన్నారు. పిఎండిఎస్ ముఖ్య ఉద్దేశం రైతులకు నిరంతరంగా పంట నష్టం జరగకుండా, ఆర్థికంగాను లాభాలను చేకూరడమే దీని ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఈఓఆర్డి శివకుమార్, చలివెందుల పంచాయతీ ప్రత్యేక అధికారి సుధీంద్ర కుమార్, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ రవి, ఉద్యాన శాఖ అధికారి మహేష్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆదిశేషులు, ఏపీవో లలిత, పశు వైద్యాధికారి రాధిక, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వైద్యధికారి ఆధ్వర్యంలో పరిసరాల శుభ్రత పై అవగాహన



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**బ్రమ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త**

మండలపరిధిలోని కపటలింగన పల్లి గ్రామమునందు వైద్యధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పరి సరాల పరిశుద్రత రోగాల నివారణ అను అంశం పైప్రాథమిక పాఠశాల యందు అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది ఈ సందర్భగా ప్రజలకు తెలియ చేస్తూ ప్రతి శుక్రవా రం డ్రైడే ఫ్రైడే పాటించాలని పరిసరాల శుభ్రత వలన డైఏరియా వంటి అంటూ రోగాలు ప్రభలకుండఅరికట్టవలె నని టైర్లు పాత కుండలు ల్నాటి వాటిలో నిరునిలువకుండా జాగ్రత్తలు తిసుకోవాలని తెలియ చేసారు. అదేవ్నిద గా పొగాకు సిగరె ట్ వంటివి వాడటం వలన నోటి క్యాన్సర్ వచ్చే ప్రామా దం ఉందని తెలిపారు అనంతరం పి హెచ్ యన్ ఎస్తేర్ రాణి గర్భవతులకు హైరిస్క్ వారికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహకల్పిస్తూ వారిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమం లో వైద్యధికారి డాక్టర్ రాజేష్ కుమార్. పి. హెచ్ యన్. ఎస్తేర్ రాణి.ఆశాలు. వైద్య స్నిబ్బది ప్రజలు పాల్గొన్నారు.

# దోమల పుట్టకూడదు కుట్టకుడదు అవగాహన కార్యక్రమం



**బెలుగుప్ప జూన్ 19. ప్రభాత వార్త**

బెళుగుప్ప మండలము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక , కళ్యాణదుర్గం మలేరియా సుబ్యూనిటీ అధికారి ఎస్.తిరుపాలయ్య ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్స వాల్లో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించితిమి, దోమలు ద్వారా వచ్చే మలేరియా, డెంగీ,చికెన్ గున్య, మెదడువాపు,భోదకాలు, వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించితిమి.ముఖ్యంగా దోమలు పుట్టకూడదు కుట్టకూడదు, ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని, రాత్రిపూట దోమతెరలు వాడాలని, సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల మురికి నీరు నిలువనించకుండా మట్టి గాని లేదా వేస్ట్ ఆయిల్ గాని చల్లుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే దగ్గర్లోనే ఆరోగ్య ఉప కేంద్రానికి గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని అవగాహన కలిగించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, ఆరోగ్య కార్యకర్తలు గోవిందు,రాధమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై బాలయ్య నినాదాల హోరు

## కోలాహలంగా కూటమి పాలన విజయోత్సవం



విజయోత్సవ సభ దృశ్యం

**హిందూపురం జూన్ 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అయిన సందర్భంగా సుపరిపాలన విజయోత్సవ వేడుకలు హిందూపురం నందు శుక్రవారం సాయంకాలం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ ఆధ్వర్యంలో సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం



అంబేద్కర్ కు నివాళి

ప్రాంగణం నుంచి ర్యాలీ ప్రారంభమై బెంగళూరు రోడ్డు, మెయిన్ బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ప్రధాన కూడలల్లో ఉన్న నేతల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్



పాల్గొన్న కూటమి నాయకులు



చక్రి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

రాజు, అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, అమర్, జనసేన ఇన్చార్జి ఉమేష్, గ్రంథాలయ చైర్మన్ వెంకట్ బహిరంగ సభ వేదికపై ప్రాధాన్యత ఇచ్చారు. ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ తాను ఇక్కడికి గెస్ట్ గా రాలేదని బాలయ్య అభిమానిగానే వచ్చాను అన్నారు. హిందూపురం అంటే నందమూరి పురం అని.. ఇది ఎప్పటికీ మారదని, టిడిపి జెండా ఇక్కడ రెపరెపలాడడం శాశ్వతం అన్నారు. ఏపీలో నరరూప రాక్షస జగన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడి రెండేళ్ల అయిందని హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో కూటమి నాయకులు ప్రసంగించారు. జై బాలయ్య నినాదాల తో కార్యకర్తల హోరెత్తించారు. అంతకు ముందు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ పెద్ద సంఖ్యలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నిమ్మకాయల రాము, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎర్రగడ్ల పవన్ కుమార్, తలుపుల భార్గవ్, మొదలగువారు వారు, నియోజకవర్గ వ్యాప్తంగా చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్, పట్టణ ప్రాంతాల నుంచి కన్వీనర్లు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

# ఈ నెలలోపే రైల్వే రోడ్డు పనులు పూర్తి

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



మల్లికార్జున

**హిందూపురం జూన్ 19 ప్రభాతవార్త**

పట్టణంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న రైల్వే రోడ్డు నిర్మాణం పనులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. పనుల అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే బాలయ్య పట్టణానికి ప్రత్యేకంగా విడుదల చేయించిన రూ. 92.50 కోట్ల నిధులలో రైల్వే రోడ్డు ప్రధానమైనదని చెప్పారు. 70 అడుగుల సిమెంట్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సి వ్ రివిజన్ ప్రక్రియ హిందూపురంలో కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని గుడ్డం శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ఆవరణలోని కోనేరును అహుడా నిధులు కోటిన్నర రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు శరవేగంగా చేస్తున్నామని చెప్పారు. వినాయక చవితి పండుగ లోపు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పట్టణంలోని 10 పార్కుల అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాలతో ఆ దిశగా పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

# ఘనంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం

## తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో భావోద్వేగ వీడ్కోలు

## సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



రిటైర్డ్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

**కంబదూరు , జూన్ 19, ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలం దించి మే 31న పదవీవిరమణ పొందిన బి.హనుమంతరాయుడికి శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు భారతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ హనుమంతరాయుడు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు పాఠశాలకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. హనుమంతరాయుడు సహచర ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఆదర్శ ఉపాధ్యా యుడిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.విశ్రాంతి ఉపాధ్యాయుడు హనుమం తరాయుడు మాట్లాడుతూ.. తాను పనిచేసిన పాఠశాలలో ప్రతి ఉపాధ్యా యుడు అందించిన సహకారాన్ని జీవితాంతం మరిచిపోలేనని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి హనుమం తరాయుడికి దుశ్శాలువ కప్పి, పూలదండలు వేసి, జ్ఞాపిక మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో ముగిసింది.

# మండల మీట్‌కు... అభివృద్ధి, సంక్షేమం పట్టదా..!!

- గంటలో ముగిసిన మండల సర్వసభ్య సమావేశం
- ప్రజా ప్రతినిధులు రాక...గంటలు వేచి చూసిన అధికారులు
- కోరం సభ్యుల రాక కోసం...పడిగాపులు పడ్డ ఎంపిపి, ఎంపిడిఒ
- ఎట్టకేలకు మీటింగ్ ప్రారంభించి గంట వ్యవధిలో ముగింపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

**గోరంట్ల, జూన్ 19 ప్రభాతవార్త**

గోరంట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధి సంక్షేమం అనే అంశాలపై ప్రాధాన్యత లేనివిధంగా మండల మీట్ దాదాపు గంట వ్యవధిలో ముగించేయడం ఆ మీటింగ్ యొక్క వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ప్రధానంగా మండల మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం గత మూడు నెలల కాలంలో మండల పరిధిలోని అన్ని శాఖల ద్వారా జరిగిన



ప్రజా ప్రతినిధుల రాకకై ఎదురుచూస్తున్న అధికారులు

అభివృద్ధి, వచ్చే మూడు నెలల్లో అభివృద్ధి పనుల కోసం తీసుకోబోయే నిర్ణయాలు వంటి అంశాలపై మండల స్థాయి అధికారులతో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులతో చర్చించాలనేవి ముఖ్యఉద్దేశం. అయితే ఇందుకు విరుద్ధంగా శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో జరిగిన మండల మీట్ అని చెప్పవచ్చు. వివరాలు ఇలా వున్నాయి. మండల అధ్యక్షురాలు ప్రమీల మూర్తి అధ్యక్షతన ఎంపిడిఒ కమలాబాయి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అయితే శుక్రవారం 10.30 గంటలకు జరగబోవు మండల మీట్‌కు ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ఈనెల 8న ఒక సర్క్యులర్ జారీ చేస్తూ అందరికీ ఆ సమాచారాన్ని చేరవేశారు. అయితే శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 12.10 గంటల వరకు ప్రజాప్రతినిధులు, కార్యక్రమం నిర్వహించే ఎంపిపి, ఎంపిడిఒ సమావేశ భవనంలోకి రాకపోవడంతో అక్కడికి హాజరైన అరకొర అధికారులు నిట్టూర్పుతో కూర్చోవలసి వచ్చింది. ఆఖరికి ఉన్న అరకొరమంది సభ్యులు, అధికారులతో తూతూ మంత్రంగా సమావేశం ప్రారంభించి దాదాపు గంట వ్యవధిలోనే ముగించేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మండల అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ఇలాంటి సమావేశం ఇలా నిరుపయోగంగా మారడంపై అనేక విమర్శలు ప్రారంభమవుతున్నాయి. జరిగిన ఈ సమావేశంలో కొన్ని శాఖల అభివృద్ధి ప్రణాళికలను అధికారులు వివరించారు. ఈ సమావేశానికి హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రవిమోహన్, పాయల రమణ, సిడిపిఒ శాంతిలక్ష్మి, సూపర్‌వైజర్ నాగరాణి, మండల విద్యాశాఖ అధికారులు గోపాల్, జాన్‌రెడ్డప్ప, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ మండల కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్,జూన్ 19, ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్1938 శెట్టూరు బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండల శాఖల నూతన కమిటీల ఎన్నికలు శుక్రవారం కళ్యాణదుర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, రాష్ట్ర సీనియర్ నాయకులు సత్యప్రసాద్, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యుడు సాకే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, జిల్లా కార్యదర్శి దామోదర్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించారు.ఎన్నికల్లో శెట్టూరు మండల గౌరవాధ్యక్షులుగా బి. ఈరన్న, అధ్యక్షులుగా ఎం. వన్నూరుస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా బి. సిద్ధగంగప్ప, ప్రధాన కార్యదర్శిగా డి. మురళి, అదనపు కార్యదర్శిగా ఎస్. వన్నూరుస్వామి ఎన్నికయ్యారు. బ్రహ్మసముద్రం మండల గౌరవాధ్యక్షులుగా వై. సంగప్ప, అధ్యక్షులుగా కె. మహేష్, అసోసియేట్ అధ్యక్షులుగా రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమశేఖర్, అదనపు కార్యదర్శిగా అన్వర్ ఎన్నికయ్యారు. కళ్యాణదుర్గం మండల గౌరవాధ్యక్షులుగా యు. నాగరాజు, అధ్యక్షులుగా ఎం. కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా కె. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా జె. మంజునాథ్, అదనపు కార్యదర్శిగా డి. సురేష్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన, ప్రభుత్వ విద్య పరిరక్షణ, సంఘ బలోపేతం, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, 12వ పీఆర్సీ అమలు, పదోన్నతులు, బదిలీలు తదితర సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్1938 ఆధ్వర్యంలో మరింత సమిష్టిగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బుటారి వెంకటేశులు, బి.సి. తిమ్మప్ప, బొమ్మయ్య, తలారి కృష్ణ, చెన్నకేశవులు, యువ నాయకులు జగదీష్ కుమార్, బెలుగుప్ప మండల గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ, అధ్యక్షుడు మారెన్న, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, కంబదూరు మండల గౌరవాధ్యక్షులు భువనేంద్ర, అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి అక్కులన్నతో పాటు బెలుగుప్ప, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, శెట్టూర్, కంబదూరు, కుందుర్పి మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షుడు రవీంద్ర తెలిపారు.

# రైల్వే ట్రాక్ భద్రతను మెరుగుపరచేందుకు దోస్త్ యాప్..

## గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా

**గుంతకల్ రైల్వే జూన్ 19 : ప్రభాత వార్త :**

గుంతకల్ రైల్వే డివిజనల్‌లో వంకరట్రాక్‌ప్రాంతంలో భద్రతను మెరుగు పరచేందుకు దోస్త్‌యాప్‌ను గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా ప్రారంభించారు గుంతకల్లు-నంద్యాల మార్గంలోని మల్కాపురం-ధోన్-మల్లియాల సెక్షన్‌లో దోస్త్ (డిజిటల్ ఆక్యుపెన్సి సేఫ్టీ ట్రాకింగ్ దోస్త్) యాప్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టారు మల్కాపురం- ధోన్- మల్లియాల సెక్షన్‌లో వరుసగా 5 వంకరలు ఉండటంతో, ట్రాక్ మెయింటెనర్లు మరియు ఫీల్డ్ సిబ్బందికి రైళ్లు వస్తున్నాయో గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ట్రాక్‌పై పనిచేసే సిబ్బంది భద్రతను మరింత బలోపేతం చేయడానికి, రైలు బ్లాక్ సెక్షన్‌లోకి ప్రవేశించిన వెంటనే దోస్త్ యాప్ వారి మొబైల్ ఫోన్లకు తక్షణ హెచ్చరికలను పంపుతుంది. దీంతో ఈ సవాళ్లతో కూడిన ప్రాంతంలో భద్రత మరియు పరిస్థితులపై అవగాహన గణనీయంగా మెరుగుపడుతుదన్నారు. దోస్త్‌యాప్‌వల్లముఖ్య ప్రయోజనాలు మొబైల్ ఫోన్లకు తక్షణ రైలు ప్రవేశ హెచ్చరికలు ,ట్రాక్ నిర్వహణ సిబ్బంది భద్రతలో మెరుగుద లవంకర ట్రాక్ ప్రాంతాల్లో పరిస్థితులపై మెరుగైన అవగాహ న,ఫీల్డ్‌లో వేగవంతమైన సమాచార ప్రసారం మరియు స్పంద నముందువరుసలో పనిచేసే రైల్వే ఉద్యోగుల కోసం సాంకేతిక ఆధారిత భద్రతా కార్యక్రమం దక్షిణ కోస్తా రైల్వే ఉద్యోగుల భద్రత మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సాంకేతికతను వినియోగించాలనే తన నిబద్ధతను దోస్త్ యాప్ విజయవంతమైన అమలు మరోసారి చాటిచెప్పింది.. ఈ కార్యక్రమంలో సీనియర్ కోఆర్డినేషన్ శ్రీనివాస్, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





దోస్త్ యాప్‌ను ప్రారంభించిన గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా.

# పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాల కేటాయింపులన్నీ రద్దు..!

## -ఉరవకొండ గ్రామసభలో ప్రకటించిన డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్

## -సర్వే వివరాలు సరిచూసుకోవాలన్న డిప్యూటీ ఎంపీడీవో ఎస్.మహమ్మద్ రఫీ



గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్

**ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పబ్లిక్ పర్పస్ స్థలాల కేటాయింపులన్నింటినీ రద్దు చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్ కుమార్ ప్రకటించారు. ఈ విషయమై తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదికను పంపుతున్నామన్నారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణం లో శుక్రవారం



సభలో అధికారులను నిలదీస్తున్న లోకాయుక్త పిర్యాదుదారు మీనుగ మధుబాబు

మండల డిప్యూటీ పంచాయతీ అభివృద్ధి అధికారి (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ) షేక్ మహమ్మద్ రఫీ అధ్యక్షతన ఇటీవల జరిగిన యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్) సమాచారంపై గ్రామసభ జరుగగా ఆయన పాల్గొన్నారు. గ్రామసభలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్ మాట్లాడుతూ కేవలం గ్రామ పంచాయతీ తీర్మాణంతో స్థలాలు కేటాయించడానికి చట్టం ఒప్పుకోదన్నారు. పబ్లిక్ పర్పస్ స్థలాలు రిజిస్ట్రేషనుల జరుగకుండా 22ఎ కిందకు తీసుకువస్తున్నామన్నారు. లత్తవరం రోడ్డు, సీసీవీ ప్యాలెస్‌వద్దగల పబ్లిక్ పర్పస్ స్థలాల్లో నిర్మించిన ఇళ్లు, కట్టడాలను కూడా స్వాధీనం చేసుకుంటామన్నారు. స్థలాల్లో కళ్యాణ మండపాలు, ఇతరత్రా భవనాలు గుర్చి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని మంత్రివర్గంలో చర్చించి వాటికి లీజులునిర్ధారించే అవకాశంఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గుడులు, బడులకు ఇచ్చిన స్థలాలు కూడా రద్దు చేస్తున్నామని వాటిపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. పంచాయతీ స్థలాలు ఊరి ఆస్తని ఏ ఒక్కరి సొత్తో కాదన్నారు. మండల డిప్యూటీ పంచాయతీ అభివృద్ధి అధికారి (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ) షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ అన్ని స్వర్ణ గ్రామాల్లో జనాభా వివరాలు, సామాజిక-ఆర్థికస్థితి, విద్య, ఉపాధి, గృహ పరిస్థితులు, ప్రాథమిక సౌకర్యాల లభ్యత, ఇంటి స్థితిగతులు, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన గృహ, పౌరస్థాయి సమాచారం సేకరణ నిమిత్తం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరిగిందన్నారు. సర్వే సమాచారం మొత్తాన్ని ప్రతి స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో గురువారం నుంచి ప్రదర్శించడం జరిగిందన్నారు. సమాచారంలో తప్పులు ఉంటే 24వతేదీ వరకు అర్జీలు సమర్పించాలన్నారు. 26 వరకు అర్జీలు పరిశీలించి వాటిని సరిచేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అధికారులను నిలదీసిన లోకాయుక్త పిర్యాది మీనుగ మధుబాబు:**

కాగా రద్దు చేసిన పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాల జాబితాను డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్ చదువుతున్న సమయంలో అక్కడికి వచ్చిన లోకాయుక్త పిర్యాది మీనుగ మధుబాబు పబ్లిక్ పర్పస్ స్థలాలు స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాదనకు దిగారు. లోకాయుక్తతో పాటు కలెక్టర్ ఇదివరకే ఆయా స్థలాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించినా స్థలాలు రద్దు అంటూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంలో విచారణలు, పరిశీలనలు, అధికారుల పర్యటనల సమయంలో కనీసం పిర్యాది అయిన తనకు కూడా సమాచారం అందించడం లేదని మండిపడ్డారు. అధికారులు ద్వంద వైఖరి విడనాడాలని సూచించారు.

# బెల్టుషాపులు, బహిరంగ మద్యపానం నియంత్రణకు స్పెషల్ డ్రైవ్‌లు

## -ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అనంతపురం జిల్లా డిప్యూటీ కమీషనర్ ప్రసాద్ -ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్, విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టుల తనిఖీ

**ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త**



ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో సమీక్ష నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ప్రసాద్

మద్యం బెల్టుషాపులు, బహిరంగ మద్యపానం నియంత్రణకు గాను పటిష్ట నిఘా కొనసాగిస్తూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అనంతపురం జిల్లా డిప్యూటీ కమీషనర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రాంమోహన్ రెడ్డితో కలిసి ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌తోపాటు విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. ఎక్సైజ్ స్టేషన్ తనిఖీలో స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, రాబడిపై సమీక్షించారు. గత మూడు రోజులుగా చేస్తున్న ప్రత్యేక దాడుల్లో నమోదైన 4 మద్యం అక్రమఅమ్మకాలకేసులు, 3బహిరంగ మద్యపానం కేసులను సమీక్షించి అధికారుల నిఘా పెంచాలని సూచించారు. బహిరంగ మద్యపానం చేయకుండా ప్రజలకు అవగాహన కలి ్పంచాలని, మద్యం దుకాణాల్లో నిలువలను ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి కర్నాటక నుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని, అక్రమ మద్యం రవాణాను నిరోధించాలని చెక్‌పోస్టుల అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌బాబు, చెక్‌పోస్టు అధికారులు శ్రీరాములు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



విడపనకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ప్రసాద్

# మత్తు రహిత సమాజమే లక్ష్యం



నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకలలో భాగంగా ఉమ్మడి జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొత్తచెరువులోని శ్రీ శివ సాయి డిగ్రీ కాలేజ్‌లో మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు బి.అర్చన తెలియజేశారు. నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశం చుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని, 5 సంవత్సరం కాలం నుండి మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం చిత్త శుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షమ శాఖ, లీగల్ అథారిటీ సంస్థ, మెడికల్, పోలీస్, ఎక్సైజ్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. అలాగే ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ.. గ్రామ, మండల పట్టణ ప్రాంతాలలో మాదక ద్రవ్యాలు వినియోగం, అమ్మకం గురించి తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కళాశాలలో విద్యార్థులతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం అంశంపై అందరి చేత ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, ఈగల్ డిపార్ట్మెంట్, టి.హెచ్.చాంద్ బాషా, సీనియర్ సహాయకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు నిరంతర సేవలందిచడమే ఆర్డీటీ లక్ష్యం

## - ఘనంగా ఫాదర్ విన్సెంట్ పెర్రర్ 17వ వర్ధంతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

పేదలకు నిరంతర సేవలందిచడమే లక్ష్యంగా ఆర్డీటీ ముందుకు పోతుందని చైర్మెన్ డాక్టర్ హరినారాయణ అన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పెర్రర్ స్మారక కమిటీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ సంయుక్తంగా ఘనంగా నివాళులర్పించారు. కార్య నిర్వాహకులు నాగ లింగయ్య, సాకే హరి మాట్లాడుతూ..ఆరు దశాబ్దాలకాలంగా కరువు పీడిత ఉమ్మడి జిల్లా ప్రజలను ఆదుకున్న ఆపద్బాంధవుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ అన్నారు. పేద ప్రజలు అభివృద్ధి, సామాజిక చైతన్య మార్పు చెందా లంటే పేదరిక నిర్మూలన జరగాలని పరితపించిన గొప్ప మానవతావాది ఫాదర్ విన్సెంట్ పెర్రర్ అన్నారు. కార్య క్రమంలో ఆర్డీటీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, రఫిక్, పుష్ప, స్మారక కమిటీ సభ్యులు తోట నాగరాజు, నాసీల నాగేంద్ర, దాసన్న, కృష్ణమూర్తి, రంగస్వామి, దాసరి ఆదినారాయణ, శంకర్ కుళ్లాయప్ప, జేఏసీ నాయకులు కుంటిమద్ది ఓబులేసు, సుగమంచి శ్రీనివాసులు, కావేటి ఉమా మహేశ్వరి, శిరీషాల మల్లీ, ఈశ్వరయ్య, శ్రీధర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17వ వర్ధంతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

పేద ప్రజల అభివృద్ధి, సామాజిక చైతన్య మార్పు కోసం తుది వరకు సేవలందించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయారని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక అనంతపురం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, వసంత కుమార్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి కార్యదర్శి షేక్షావలి, ఉపాధ్యక్షుడు రంగనాథ్, మైనారిటీ నాయకులు రసూల్, దివ్యాంగుల సహాయకుడు ప్రదీప్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డిలు పేర్కొన్నారు.

శుక్రవారం ఫాదర్ ఫెర్రర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయనకు దివ్యాంగుల సంఘాల తరపున ఘన నివాళులర్పించారు. దివ్యాం గులు ముఖ్యంగా చూపులోపం, మాట వినికిడి లోపం గల దివ్యాం గులు ఎంతోమంది ఈరోజు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉద్యో గాలు చేస్తున్నారంటే అది ఒక ఆర్డీటి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ యొక్క కృషి అని చెప్పు కోవచ్చున న్నారు. ఈ కార్యక్రమంలో ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# అనంతపురం జిల్లాలో ఎస్.ఎస్.సి/ఏపిఓఎస్ఎస్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్.ఎస్.సి/ఎపిఓఎస్ఎస్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదలయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన అందులో వివరించారు.

అనంతపురం జిల్లాలో ఎస్ఎస్‌సి పరీక్షలకు మొత్తం 7,317 మంది విద్యార్థులు హాజరుకాగా, 5,998 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ఉత్తీర్ణత 81.97శాతం బాలుర ఉత్తీర్ణత 79.67 శాతం కాగా, బాలికల ఉత్తీర్ణత 85.90 శాతం నమోదు కావడంతో బాలికలు మెరుగైన ఫలితాలు సాధించినట్లు తెలుస్తోంది. ఎస్.ఎస్.సి/ఎపిఓఎస్ఎస్ పరీక్షల్లో 695 మంది హాజరుకాగా, 627 మంది ఉత్తీర్ణులై 90.22 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. అలాగే ఎపిఓఎస్ఎస్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1,488 మంది హాజరుకాగా, 1,230 మంది ఉత్తీర్ణులై 82.66 శాతం ఉత్తీర్ణ త శాతం సాధించారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషిని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిచే విధంగా, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని అందరూ కృషి చేయాల్సి ఉందని తెలుపుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

### సబ్సిడి వేరు శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### - తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడి వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపా ధ్యక్షులు దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లు మడి సచివాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఆయన వేరుశనగ విత్తన కాయలను పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది నారాయణమ్మ, మల్లిక, టిడిపి నాయకులు చిట్టినా యుడు, వేణుగోపాల్, దేగల శివయ్య, రాజు, రామాంజినేయులు రైతులు పాల్గొన్నారు.



వేరుశనక్కాయలు పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి

# ఇంటింటా చెట్లు.. ఊరంతా వరం

## - ఆర్డిటి ఏటిఎల్ వేమయ

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

పేద ప్రజల ఆపద్బాంధవుడు అయిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటా చెట్లు- ఊరంతా వనం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటిఎల్ వేమయ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ ఒక చెట్టు, మని షికొక మొక్క నాటుదాం. స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎల్ గోపాల్, సీఈఓ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మధు చంద్రశేఖర్, సిబిటి, సిడిసి మెంబర్లు డాల్ రమేష్, గిరిబాబు, కె.పెద్దక్క, ఆదెన్న, చిన్న, శివన్న, రాజేశ్వరి, ధనలక్ష్మి, బాలనాగమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



విన్సెంట్‌ఫెర్రర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సర్ ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టండి

### - జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను వైకాపా నేతలతోపాటు కోరిన సాకే శైలజానాథ్

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని వైఎస్ఆర్‌సిపి నేతలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. వీరిలో అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల సమన్వయ కర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఉన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ప్రభాతవార్తకు తెలియజేస్తూ.. ఈ నెల 15వ తేది నుంచి ప్రారంభమైన సర్ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలతోపాటు సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికార పార్టీకి చెందిన బిఎల్ఎలు, బిఎల్ఓలతోపాటు ఓటర్లపై కొందరు పెత్తనం చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇందుకు సంబంధించిన కొన్ని సాక్షాలను కలెక్టర్‌కు అందించినట్లు ఆయన తెలిపారు. సర్ ప్రక్రియలో అధికార పార్టీ ప్రమేయం లేకుండా చూడాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. క్షేత్రస్థాయిలో తప్పులు జరిగితే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించ కుండా చూడాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో వైసిపి బూత్ విభాగం జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, సాకే రిత్విక్, జడ్పిటిసి నీలం భాస్కర్ ఉన్నారు.



వేరుశనక్కాయలు పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి

# ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులు..ఫిర్యాదు చేస్తేనే చర్యలు

### : తాడిపత్రిలో వివాదాస్పదంగా మారిన వైద్య పరీక్షల కేంద్రం : నిర్వాహకుల నిర్వాకం..అధికారుల తీరుపై ఆగ్రహం





సీఆర్ దయాగ్నస్టిక్ సెంటర్‌ను జప్తు చేసిన డీఎంహెచ్‌వో ఈబీ దేవి

తాడిపత్రి, జూన్ 19, ప్రభాతవార్త: పదో తరగతి కూడా చదవని వారు వైద్య పరీక్షల కేంద్రాలు తెరచి కొందరు, ఔషధ దుకాణాలు తెరచి మరికొందరు, క్లినిక్‌లు తెరచి ఇంకొందరు కాసులు దండుకుంటున్న ఉదంతాలు తరచూ బయట పడుతున్నా అధికారులు నామ మాత్రపు దాడులతో సరిపెడుతుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువు లుగా మారుతున్న ఇలాంటి వారి పట్ల రాతపూర్వక ఫిర్యాదులు అందితేనే అధికారు లు చర్యలకు దిగుతుండటం సర్వత్రా విమ ర్శలకు దారితీస్తోంది. ఇలాంటి సంఘటనే తాడిపత్రి పట్టణంలో శుక్రవారం చోటు చేసుకోవడం విశేషం. తాడిపత్రిలోని నంద్యాల రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సీఆర్ దయాగ్నస్టిక్ సెంటర్‌పై పీజీఆర్ఎస్‌లో వీర నాగరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఏకంగా డీఎమ్అండ్‌హెచ్‌వో ఈబీ దేవి శుక్రవారం ఆకస్మిక తనిఖీకి వచ్చారు. సీఆర్ దయాగ్నస్టిక్ కేంద్రంలో యథావిధిగా సిబ్బంది రక్త పరీక్షలు చేస్తుండటం, డీఎమ్అండ్‌హెచ్‌వో వచ్చిన విషయాన్ని తెలుసుకొని రోగులను లోపలే ఉంచి లోపలే తాళం వేసుకోవడం, చుట్టుపక్కల విచారించి తలుపులు తట్టినా తెరవకపోవడం వంటి చర్యలతో డీఎంఅండ్‌హెచ్‌వో బయట నుంచే సీల్ వేసి జప్తు చేశారు.



పోలీసుల సమక్షంలో తెరుస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్ తలుపులు

ఇంతలో సదరు రక్తపరీక్ష కేంద్రంలో వైద్యపరీక్షలకు వచ్చి లోపలే ఇరుక్కుపోయిన దొడ్లో ఓబులేసు అనే వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి తమ పరిస్థితిని వివరించాడు. దీంతో విషయం డీఎంఅండ్‌హెచ్‌వోకు తెలిసి పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు

విషయం వివరించారు. ఆ తర్వాత పోలీసుల సాయంతో సదరు రక్తపరీక్ష కేంద్రం తలుపులు తెరిపించి అందులోని రోగులను బయటికి పంపి మరోసారి డీఎంఅండ్‌హెచ్‌వో జప్తు చేశారు. ఈ సందర్భంగా విలేకరులు సంధించిన పలు ప్రశ్నలకు

డీఎంఅండ్‌హెచ్‌వో సమాధానాలు ఇవ్వడానికి తడబడ్డారు. పట్టణంలో అనుమతుల్లేని వైద్యం చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల

ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇటీవల సీజ్‌చేసిన రక్తపరీక్ష కేంద్రాలు వారం తిరక్కుండానే తిరిగి తెరచుకొని తమ కార్యకలాపాలు కొనసాగిస్తుండటం పట్ల వైద్యారోగ్యశాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటోందని విలేకరులు డీఎంఅండ్‌హెచ్‌వోను ప్రశ్నించారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప వైద్య ఆరోగ్యశాఖ స్పందించడం లేదని, నాడీ పట్టడం తెలియని నకిలీలతో ప్రజల ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి దృష్టికి విలేకరులు తీసుకొని పోయారు. ఆమె యథావిధిగా పరిశీలిస్తున్నామని,

ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని, అన్ని అర్హతలు ఉంటే ఆర్ఎంపీలు వైద్యం చేసుకోవచ్చని సమాధానమిచ్చి నిష్క్రమించడం విశేషం.

# దానిమ్మ పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు - ఉద్యాన శాస్త్ర వేత్త సుబ్రమ్మణ్యం



మాట్లాడుతున్న ఉద్యాన శాస్త్ర వేత్త సుబ్రమ్మణ్యం



: రైతులతో ఉద్యాన శాఖ అధికారులు

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

దానిమ్మ పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, తెగులు, చీడ పీడల నివారణపై శుక్రవారం మండల పరిధిలోని ఆకులేడు రైతు సేవా కేంద్రంలో ఉద్యాన శాస్త్ర వేత్త సుబ్రమ్మణ్యం, ఉద్యాన అధికారిని శైలజా ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కల ఎంపికలో భాగంగా దానిమ్మను ప్రవర్తనం ద్వారా మంచి దిగుబడిని ఇచ్చే ఆరోగ్య వంతమైన మొక్కలు, గాలి అంట్లు, లేదా టిష్యూ కల్చర్ మొక్కలు మొదటిగా జైన్ క్యాడిలా కంపెనీ ద్వారా ప్రవర్తనం అవుతాయని తెలిపారు. ఎరువుల యాజమాన్యం కింద మొదటి సంవత్సరం నాలుగు నెలల వరకు ఒక్కో మొక్కకు 125 గ్రాముల వేప పిం డి, 5 కెజిల పశువుల ఎరువు, 7 నెలల తర్వాత 250 గ్రాముల వేప పిండి, 10 కెజిల పశువుల ఎరువులు వేసుకోవాలని మొక్క ఎదుగు దలకు డ్రిఫ్ట్ మం దుల ద్వారా 1919, 28280, 130 45, సంబం ధిత ఎరువులు ఉపయోగించాలన్నారు. బ్యాక్టీరియా, తెగులు అంటు ఉన్న మొక్కల ద్వారా కొమ్మలు కత్తిరించే కత్తెర ద్వారా వ్యాప్తి చెందు తుందని తెలిపారు. తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి బోర్డు మిశ్రమాన్ని స్ప్రే చేసుకోవాలన్నారు. బ్యాక్టీ రియా లక్షణాలు కనిపించిన కాయలను కత్తి రించికాల్చి వేయాలన్నారు. పంట సీజన్ సమయంలో ప్రధాన సమస్యగా వచ్చే దేగల ద్వారా వచ్చే నష్టాన్ని తోటలో టార్చ్ లైట్ పద్ధతి ద్వారా నివారించ వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా సిబ్బంది అనిత, నారాయణమ్మ పాల్గొన్నారు.

# పి ఎం డీ ఎస్ విధానం తో అధిక దిగుబడులు



పంట సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి నారాయణ నాయక్



జీవామృతంతో 30 రకాల విత్తన శుద్ధి ప్రదర్శన చేసిన వ్యవసాయ సిబ్బంది ,

నల్లచెరువు జూన్ 19 ప్రభాతవార్త ,

పి ఎం డీ ఎస్ విధానంతో పంట సాగుచేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధిస్తారని. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని తలమల్ల వాండ్లపల్లి గ్రామ పంచాయతీలోని వనంవారిపల్లిలో పి ఎం డీ ఎస్ విధానం పై ఏవో లక్ష్మి ప్రియ ఆధ్వర్యంలో ఈ విధానంలో పంట సాగు పై అవగాహన కల్పించారు. జిల్లా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎల్. నీనో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుంది ఈ తక్కువ వర్షపాతం లో రైతు సోదరులు పంటలను సాగు చేసుకుని ఆర్థికంగా నష్టపోకుండా ఉండా లంటే పంట వేసే ముందు ఖాళీ భూములలో గుళికలు చల్లి విత్తనాలను ద్రవ జీవా మృతంతో విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం బంకమును బూడిదలను కలపడం వల్ల విత్తన గుళికలు తయారవుతాయని విత్తన సాగు చేయాలని పి ఎం డీ ఎస్ విధానంలో సాగు చేస్తే తొలకరి జల్లులు పడగానే ఈ విత్తనాలు మొలకెత్తుతాయి.

దీనివల్ల వేర్లు లోతుగా వెళ్లి, భూగర్భ జలాలను బాగా గ్రహిస్తాయి. వివిధ 30 రకాల విత్తనాల సాగు చేసుకోవడం ద్వారా పంట లను దగ్గరగా విత్తడం వల్ల నేల పూర్తిగా కప్పబడిపోయి కలుపు మొక్కలు పెరగవని పప్పుధాన్యాలు వేయడం వల్ల గాలిలోని నత్రజని నేలలో స్థిరపడు తుంది. మిగిలిన పంటల అవశే షాలు సహజ ఎరువుగా మారుతాయన్నారు. ప్రత్యేకంగా ఎరువులు, పురుగు మం దులు వాడాల్సి న అవసరం చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్ర మం లో తహసీల్దార్ రవి నాయక్, ఏపీ సీఎం ఎఫ్ లక్ష్మీ నాయక్, మండ ల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి డిప్యూటీ అధికారి బాబురావు, డాక్టర్ మల్లికార్జున, ఏపీవో మంజునాథ్ , సి సి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను పరిశీలించిన జెసి

పెద్దవడుగూరు, జూన్ 19 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం అప్పేచర్ల గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పను లను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కనకప్రసాద్‌రావు, తహశీ ల్దార్ పి.ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలు

నల్లమాడ, జూన్ 19 ప్రభాతవార్త,

స్థానిక ఆర్డిటి కార్యాలయంలో గ్రామస్తులు, ఆర్డిటి సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వా సుపత్రి సమీపంలో ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్ డి టి కార్యాలయ ప్రాంగణం లో మొక్కలు లు నాటారు. వారు మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదలను గుర్తించి ధనవంతులతో పాటు ఆర్థికంగా ఎదగడానికి పలు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏటిఎల్, గ్రామస్తులు బుట్టి నాగభూషణం, కోట్ల మంజునాథ్ రెడ్డి, నా యుడు, పేపర్ చంద్ర, గంగాద్రి, నరసింహులు అగ్గి రాముడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహులు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ సక్సెస్



మహిళలకు చెక్కును అందిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే



మంత్రుల మాటా మంతి



సభకు విచ్చేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు

( మొదటి పేజీ తరువాయి )

ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ గత ప్రభుత్వంలో ఆగిపోయిందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ మీద సంవత్సరంలో ఖర్చుపెట్టామని, పనిని దాదాపు రెట్టింపు చేశాం అని, ఆరు మోటార్లు నడిచే దగ్గర 12 మోటార్లు నడిచేలా ప్రభుత్వం చేసిందన్నారు. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల లోపల ఈ జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి చూపిస్తామన్నారు. కుటుంబంలో ఐదు మంది ఉంటే అందరికి తల్లికి వందనం ఇచ్చామన్నారు. రేపు సాయం త్రం ఐదు గంటలకి మళ్ళీ అన్నదాత సుఖీభవ ఇవ్వబోతు న్నామన్నారు. రాయలసీమలో 40 వేల కోట్లతో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద, హార్టికల్చర్ హబ్ మీద రాబోయే మూడేళ్లలో ఖర్చు పెట్టనున్నట్లు తెలిపారు. ఖచ్చితంగా పోలవరాన్ని పూర్తి చేసి తీరుతామని, రాయలసీమ ప్రాజెక్టుల అన్నింటికీ కూడా కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించిందని, హార్టికల్చర్ హబ్ పేరుతో 40 వేల కోట్ల ప్రాజెక్టుకి కేంద్ర సహకారంతో మనం మంజూరు చేసుకుని వస్తున్నామన్నారు. దేశానికి వంద కోట్లు పెట్టుబడుల వస్తేఅందులో 25 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు వస్తోందన్నారు. అత్యంత ఆధుని కమైనటువంటి జెట్‌ని పుట్టపర్తిచేయబోతా ఉన్నామన్నారు. పేరెంట్స్ టీచరమీటరోజుపడత దానికి ఒకరోజు మదుగానే తల్లికి వందనాన్ని కూడా పూర్తిగా విడుదల చేస్తా ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార భరోసా ఏ కార్యక్రమాన్ని కూడా ఆపమని, రాయ ప్రాజెక్టులని నిలబెడతామన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ మెగా డిఎస్సి రూపంలో దాదాపు 16,000 మంది ఉపాధ్యాయుల నియామకాన్ని అత్యంత పారదర్శకంగా చేశామన్నారు. ఇప్పటిదాకా వేలాది ఉద్యోగాలు భర్తీ చేశామని, పోలీసులైనా, ఆరోగ్య రంగమైనా, విద్యా రంగమైనా అత్యంత కీలక రంగాల్లో ఉన్న పోస్టులన్నీ కూడా భర్తీ చేస్తా ఉన్నామన్నారు. కల్యాణదుర్గంలో ఒక రెండు పరిశ్రమలు రాబోతున్నాయని, చాలా సంతోషం అని, ఎందుకంటే ఇప్పటిదాకా సత్యసాయి జిల్లాలోనే కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని, అలాగే రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్, శింగనమల, తాడిపత్రి... అన్ని నియోజకవర్గాలకు ఈ పారిశ్రామిక ప్రగతి విస్తరిస్తుందన్నారు. ఒక పరిశ్రమ పెడితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, స్థానికంగా చాలామందికి ఉద్యోగాలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆ నియోజకవర్గం, ఆ ప్రాంత ఆర్థిక అభివృద్ధిలో ఒక పరిశ్రమ చాలా కీలకంగా మారుతుందన్నారు. దేశానికి రూ.100 పెట్టుబడి వస్తే, రూ.26 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తోందని, అంటే దేశం మొత్తం మీద వచ్చే పెట్టుబడుల్లో 26 శాతాన్ని మనం ఆకర్షిస్తున్నామంటే, అది చంద్రబాబు గొప్పతనమన్నారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఖితల్లికి వందనంఖిలో సుమారుగా మూడున్నర లక్ష విద్యార్థులకు సుమారుగా 500 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఖిఅన్నదాత సుఖీభవఖి కింద 385 కోట్లు, ఖిఎన్టీఆర్ భరోసా పింఛన్ఖి కింద సుమారుగా 3,000 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన జిల్లాలో అంగన్‌వాడీ సెంటర్లు, జాతీయ రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా మేజర్ గా రెండు, మూడు ప్రాధాన్యతగా ఉన్నాయని, హార్టికల్చర్ లో భాగంగా చాలా అభివృద్ధి పొందడానికి అవకాశాలు ఉన్నా యని, రైతులందరూ కూడా హార్టికల్చర్ ద్వారా అభివృద్ధి చెందాలని, ఇండస్ట్రియల్ పరంగా సుమారుగా 8 నియోజకవర్గాల్లో, ఐదు నియోజకవర్గాల్లో కూడా తిశిiiది పార్కులు పెట్టుకోవడం జరిగిందన్నారు.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఈరోజు వరకు కానీ ఒకటో తేదీ జీతాలు పడుతున్నాయని, పెన్షన్స్ వస్తున్నాయని, నిరుపేదలకి ఒకటో తేదీ పెన్షన్స్ వస్తున్నాయని, ఒకటో తేదీ హాలిడే అయితే 31వ తేదీనే మనం పెన్షన్స్ ఇస్తా ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఒక పరిశ్రమ రాలేదని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఎవరైనా ముందుకు వస్తే వాళ్ళని తరిమే పరిస్థితి ఉండిందన్నారు. అలాగే గత సంవత్సరం హంద్రీనీవా వాటర్ గతంలో కేవలం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చేదని, దాన్ని కేవలం 100 రోజుల్లోనే దాదాపు 3,500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 1,800 క్యూసెక్కుల నుంచి 3,500 క్యూసెక్కుల వరకు నీళ్లను తీసుకొచ్చి, ఇటు తమిళనాడు బోర్డర్ లో ఉండే కుప్పం వరకు, ఇటు కర్ణాటక బోర్డర్ లో ఉండే మడకశిర వరకు కూడా ప్రతి చెరువుకు నీరిచ్చిన ఘనత మన ప్రభుత్వందే అన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అక్కాచెల్లెమ్మలకి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతన్నలకి ఖిఅన్నదాత సుఖీభవఖి కింద 20 వేల రూపాయలు ఇస్తున్నాం న్నారు. గుంతకల్లు నియోజకవర్గం కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాల్లోనే పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిం దని, ఇంకా మూడు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడు తూ విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్వర్ణాంధ్ర వైపు, నిరాశ నుంచి నమ్మకం వైపు, అస్థిరత నుంచి సుస్థిరత వైపు... ఇదే మన కూటమి రెండేళ్ల విజయ ప్రస్థానం అని పేర్కొన్నారు. హామీల్లో కాదు, అమలులో నిలిచిన ప్రభుత్వం, రాజకీయాల్లోనే కాదు ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అన్నారు. ఆలోచనలో దూరదృష్టి, అమలులో ఖచ్చితత్వం, పరిపాలనలో పారదర్శకత్వం, అభివృది ్ధలో వేగం సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు భారీ పెట్టుబ డులు తీసుకురావడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ స్టార్టప్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్... భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఖిసూపర్ సిక్స్ఖి పథకాలన్నీ కూడా ఒక సూపర్ సక్సెస్ గా చేయడం జరిగిందన్నారు. ఖిస్త్రీ శక్తిఖి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఖిదీపం 2ఖి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు, ఖిఅన్నదాత సుఖీభవఖి ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా, ఖిఎన్టీఆర్ భరోసాఖి ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు గౌరవమైన జీవితాన్ని ఇస్తున్నారన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించమని, మెగా డీఎస్సీ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమకు సంబంధించిన అన్ని జిల్లాల కలిపి 30 వేల కోట్లు మన రాష్ట్రానికి తీసుకొచ్చే కృషి కూడా చంద్రబాబు నాయుడు ద్వారా మన పయ్యావుల కేశవ్ చేయడం ఒక గొప్ప విషయం అన్నారు. అమరావతిలో జీవితకాలం తరతరాలకు కూడా ఏ ఇబ్బందీ లేకుండా రోడ్లు నిర్మిస్తున్న ఘనత మన ఈ కూటమి ప్రభుత్వానిది అని గుర్తుంచు కోవాలన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం అని, దయచేసి బిటిపి (తీగిశి) ప్రాజెక్ట్ ను సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి చేస్తున్నారన్నారు. తల్లికి వందనం నుంచి స్త్రీ శక్తి వరకు, అన్నదాత నుంచి ఎన్టీఆర్ భరోసా వరకు, మహిళా సాధికారత నుంచి మరి యువత ఉపాధి వరకు, ప్రాజెక్టులని అభివృద్ధి నుంచి నిర్మాణం నుంచి ప్రపంచ స్థాయి పెట్టుబడుల వరకు, నదుల అనుసంధానం వరకు గుడ్ గవర్నెన్స్ నుంచి మరి గ్రీన్ ఎనర్జీ వరకు ప్రతి రంగంలోనూ ప్రగతిని చూపిస్తూ ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 100 సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. 45 రోజులపాటు కూటమి ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం గురించి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. నమ్ముకున్న వాళ్లకు న్యాయం చేయాలన్నారు. అహుడా చైర్మన్ టిసి.వరుణ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ఎన్నో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చి రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కింద రూ.3397.31 కోట్ల రూపాయల మెగా చెక్కును, మహిళా సంఘాలకు 166.72 కోట్ల స్త్రీనిధి చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏపీ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ ఛైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ కేశవరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ వడ్డే వెంకట్, ఆరె కటిక వెల్ఫేర్ ఛైర్మన్ హరికృష్ణరావు, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి ఆర్డీఓ రామ్మోహన్, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర ను అభివృద్ధి చేసి చూపించడమే నా ధ్యేయం..

## వైసిపి పాలనకు కూటమిపాలనపై బహిరంగ చర్చలకు సిద్ధమా ? - మడకశిర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు


ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.


ర్యాలీగా వస్తున్న టిడిపి నాయ కులు, కార్యకర్తలు, మహిళలు,యువత

మడకశిర టౌన్ జూన్ 19 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మడకశిర నియోజ కవర్గంలో అన్ని రంగా ల్లోనూ అభివృద్ధి వైపు దూసుకో పోతున్నదని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయో త్సవం సంబరా లు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మడకశిర పట్టణం లో వాల్మీకి సర్కిల్ నుండి జ్యోతిరావు పూలే సర్కిల్ వరకు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరాపురం బస్టాండ్ లో జరిగిన బహిరంగ సభలో జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: గత వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిపై తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?అంటూ వైకాపా నేతలకు ఎమ్మెల్యే రాజు సవాల్ విసిరారు .రెండు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేసిందన్నారు గత వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే తన స్వలాభం కోసం ప్రజల రక్తాన్ని జలగంలా పీల్చి పిప్పి చేశాడే తప్ప మడకశిర అభివృద్ధిని మరిచాడని ఎద్దేవా చేశారు.తనను గెలిపించిన మడకశిర ప్రజలకు జీవితా ంతం రుణపడి ఉంటానని ఆయన సవినయంగా తెలియజేశారు.నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించిన మడకశిర నియోజ కవర్గం ప్రజలకు నా ఊపి రి ఉన్నంతవరకు మడకశిర నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని మరచి పోలేనని ప్రజలందరికీ నా శిరస్సు వంచి నమస్కరి స్తున్నాను అని అన్నారు తన గెలుపు పై వైసీపీ వారు అవాకులు చవా కులు పేలుస్తుతు న్నారు అం దుకు ఆయన ఘాటుగా స్పం దిస్తూ గెలుపు గెలుపే కానీ ఓటమి కాదని ఎప్పుడు వచ్చా మన్నది ముఖ్యం కాదు బుల్లెట్ దిగిందా లేదా ? అంటూ పవర్ ఫుల్ డైలాగ్ తో కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపారు. చెరువులకు హంద్రీనీవా నీటిని తీసుకొని వచ్చాం 27లో అన్ని చెరువులకు నీరు అందిస్తామని ఆయ న పేర్కొన్నారు. నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు కూడా రానున్నాయని తద్వారా ఇక్కడ వలసలు నివారించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తామ న్నారు. తాను మడకశిరకు వచ్చిన పద్దెనిమిది రోజుల్లోనే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అంటూ ఆయన సవినయంగా కార్యకర్తలకు నమస్కరి ంచారు.గత వైసిపి పాలనలో అవినీతి పాలన జరిగిందని ఆయన ఆరోపి ంచారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర లో టిడిపి జెండా ఎగరడం ఖాయం అంటూ ఎమ్మెల్యే రాజు ధీమా వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు అందించి విద్యుత్ అంతరాయం లేకుండా పంటలు నష్ట పోకుండా కాపాడగలిగినామని పేర్కొన్నారు. మడకశిరలో టిడిపి కార్యకర్తలు పార్టీకి వెన్ను దన్నుగా ఉండి పార్టీ విజయా వకాశాల్లో వారు ఎం తో కష్టప డ్డారు అన్నారు.కేవలం ఎమ్మెస్ రాజును 18 రోజుల్లోనే గెలిపించిన ఘనత మడకశిర టిడిపి కార్యకర్తలకు దక్కుతుందన్నారు.తల్లికి వందనం కూడా జూలై నెలలో విద్యార్థుల తల్లి ఖాతాలో జమ అవుతుం దన్నా రు.గురుకుల పాఠశాలలో గత ప్రభుత్వంలో సీట్ల కోసం డబ్బులు తీసు కున్నారు కానీ నేడు ప్రతి విద్యార్థికి ఉచితంగా అవకాశం కల్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాస్ మూర్తి, రాష్ట్రా వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. జిల్లా కార్యనిర్వాహక కార్య దర్శి న్యాయవాది రాధాకృష్ణ మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ రాజు. రాష్ట్ర ఏపీ ఐసీసీ కమిటీ మెంబర్ రామకృష్ణ. రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ భక్త ర్.మాజీ సర్పంచ్ చంద్రప్ప. గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకటేష్.జిల్లా ఉపా ధ్యక్షులు నాగేంద్ర. ఓబులేసు. శ్రీనివాసులు.ఐదు మండలాల కన్వీనర్లు నాగ రాజు ,తిప్పే స్వామి,మద్దనకుంటప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి తిమ్మరా జు. క్లస్టర్ ఇంచార్జ్ రవి.పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి.కృష్ణమూర్తి ,ఈరన్న, కార్యకర్తలు. నేతలు. మహిళలు. యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం అనువైన భూములను గుర్తించండి

## రెవెన్యూ అధికారులతో సమీక్షలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


సమీక్ష నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని పేద ప్రజలకు ఇంటి స్థలాలను పంపిణీ చేయడానికి గాను అనువైన భూములను గుర్తించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్ నగర్‌లో గల తన క్యాంపు కార్యాలయంలో తహసిల్దార్ అరుణ, డిప్యూటీ తాసిల్దార్ భోగనగౌడ్ ఇతంత్రా అధికారులతో భూసేకరణ విషయమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ సర్వే నంబర్లలోని భూము లకు సంబంధించిన మ్యా పులను పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. భూ సేకరణను వేగవ ంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

# లక్ష్యంతోనే భవితకు ముందడుగు

## . గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు - పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి - సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగాలు సులువుగా సాధించవచ్చు - ప్రభాతవార్త ఇంటర్వ్యూలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివ ప్రసాద్


జె. శివ ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

యువత లక్ష్యం నిర్దేశించుకుని దానికి అనుగుణంగా నిరంతర సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె శివ ప్రసాద్ తెలిపారు. తాను కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ కావాలని అనుకున్న ప్పటికీ అనుకోని పరిస్థితుల వలన చేరుకోలేకపోయాను అని పేర్కొన్నారు. తండ్రి మరణం అనంతరం వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అంచలంచలుగా జిల్లాస్థాయి అధికారిగా ఎదిగానని చెప్పారు. వార్త కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను ల్లో వెల్లడిం చారు.

**కుటుంబ నేపథ్యం :** మాది కడప. నాన్న సుబ్బరాయుడు. అమ్మ జె. రాములమ్మ. గ్రంథాలయ సంస్థ లో నాలుగో తరగతి ఉద్యోగి. ఇద్దరు సంతానంలో నేను రెండవ వాడిని. అక్క విజయలక్ష్మి కర్నూల్ లో ప్రభుత్వ ఆసుపత్రి హెడ్నర్స్ గా పని చేస్తున్నారు.

**విద్యాభ్యాసం :** కడపలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదో తరగతి వరకు చదువుకున్నాను. సిఎస్ఐ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివాను. ఇంటర్ భారతి జూనియర్ కళాశాలలో పూర్తి చేశాను. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తయింది. ఓపెన్ డిగ్రీలో ఎంఎస్సీ (ఎం ఎల్ ఐ ఎస్) చేశాను.

**ఇంజనీర్ కావాలని అనుకున్నా :** కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ కావాలని నేను లక్ష్యంగా పెట్టుకున్నాను. అందుకు తగ్గట్టు సన్నద్ధమయ్యాను. అయితే నాన్న అనారోగ్యం బారిన పడటంతో కోలుకోలేక పోయారు. ఆ సమయంలోనే మెడికల్ ఇన్వాల్యుడేషన్ కింద ఆయన స్థానంలో నన్ను అదే గ్రంథాలయ సంస్థలో టైపిస్టుగా ఉద్యోగం ఇచ్చారు. దీంతో నా కల నెరవేర లేకపోయింది.

**ఉద్యోగ ప్రస్థానం :** నేను 1999లో రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరి తదుపరి 2001లో కడపలో కడప గ్రంథాలయ కార్యాలయంలో టైపిస్ట్ గా పదోన్నతి పొందడమై నది. 2005లో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి రావడంతో చిత్తూరుకు బదిలీ అయ్యాను. ఆ తర్వాత కడప, కర్నూలు లో పనిచేశాను. 2008లో గ్రేడ్ వన్ గ్రంథాలయ అధికారిగా పదోన్నతి పొంది రాజంపేటకు బదిలీ అయ్యాను. అక్కడ ఏడేళ్ల పాటు విధులు నిర్వర్తించాను. 2015 ఆగస్టులో మదనపల్లికి బదిలీపై వెళ్లాను. అక్కడ కూడా ఏడు సంవత్సరాలు పాటు ఉద్యోగం చేశాను. 2022 జూన్లో తిరుపతికి బదిలీపై వెళ్లాను. అప్పుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఎసి) గా ఎనిమిది నెలల పాటు పనిచేశాను. ఆ తర్వాత జిల్లా కార్య దర్శిగా పదోన్నతి పొంది 2026 జూన్ 5న అనంతపురం జిల్లాకు బదిలీపై వచ్చాను. నేను ఉద్యోగంలో చేరిన ఏడు సంవత్సరాల తర్వాత అనగా 2008లో చనిపోయారు. ఇంకా 15 ఏళ్ల సర్వీస్ ఉంది. ఉద్యోగంలో నేను అంచలం చలుగా ఎదుగు తూ వచ్చినందుకు కుటుంబ సభ్యులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు

**వైవాహిక జీవితం :** నాకు వివాహమైంది. మాకు ఇద్దరూ పిల్లలు. కూతురు బీటెక్ తిరుపతిలోని మోహన్ బాబు ఇంజ నీరింగ్ కళాశాల లో చదువుతోంది. కుమారుడు ఇంటర్మీడియట్ చదువు తు న్నాడు. అయితే నేను అనుకున్న కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ గురించి పిల్ల లకు తెలపకపోయినా.. యాదృచ్ఛికంగా పిల్లలు ఇంజనీర్లు కావాలని లక్ష్ యాన్ని ఎంచుకోవడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. వారు అనుకున్న లక్ష్ యాన్ని చేరుకోవడానికి నా వంతు కావలసిన సహాయం సహకారం అందిస్తున్నాను.

**విధి నిర్వహణలో సంతృప్తి :** తిరుపతిలో నేను పనిచేస్తున్న సమయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కోసం సొంతంగా 30 వేల రూపాయలు విలువ చేసే మెటీరియల్ను వారికి అందజేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇలా సన్నద్ధమైన వారిలో పదిమంది డిఎస్సి లో ఉద్యోగాలు సాధించారు. ఇద్దరు కానిస్టేబుల్ గా, ఒకరు గ్రూప్ 2 ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడం అమితమైన సంతృప్తిని ఇచ్చింది. అలాగే తిరుపతి గ్రంథాలయ సంస్థ కార్యాలయానికి మరమ్మతులు చేయించి పాఠకులకు అధునాతన సౌకర్యాలు కల్పించడం జరిగింది. మదనపల్లి లోనూ గ్రంథాలయ శాఖ పక్క భవనానికి రూ 20 లక్షలతో అధునాతన సౌకర్యాలు (ఏసి, ఫర్నిచర్, ఇంటర్నెట్) కల్పించడం జరిగింది.

**యువత లక్ష్యం నిర్ణయించుకోవాలి :**

ఉన్నత చదువులు చదువుకున్న యువతీ యువకులు తమ లక్ష్యం ఏమిటో ఖచ్చితంగా నిర్ణయించుకోవాలి.. ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్ల తెలుసుకుంటూ అందుకు తగ్గట్టుగా సన్నద్ధమై ఉద్యోగం సాధించడానికి ప్రత్యేక దృష్టి సాధించాలి. ఇందుకోసం గ్రంథాలయాలను ఉపయోగిం చుకోవాలి. పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని, ఉద్యోగాలు సాధించి తద్వారా గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయాలని కోరుతున్నాను.

# ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


.ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను అనవసరంగా తిప్పుకోవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. భూ సమస్యలు, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రా లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీని పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కొని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ప్రజల సంక్షేమం, అభి వృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ రఘునా థరెడ్డి హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను అక్క డికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికా రులు ,ప్రజలు పాల్గొన్నారు.

# నియోజవర్గంలో 25వేల ఉద్యోగాల కల్పనకు చర్యలు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో యువతకు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఉద్యోగం కోసం వచ్చిన ఏ అవకాశాన్ని కూడా యువత వదులుకోవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపాల్టీలోని బ్రాహ్మణపల్లిలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.

పుట్టపర్తిలో లక్ష కోట్ల రూపా యలకు పైగా పెట్టుబడులతో 5వ తరం యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు రానుండటం ప్రాంత అభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల పెరుగుదలకు దోహద పడుతుందని తెలిపారు. అలాగే ఆమడగూరు మండలంలో రూ.51 వేల కోట్ల పెట్టుబడితో 5 వేల మెగావాట్ల సామర్థ్యంతో 33 వేల ఎకరాల్లో దేశం లోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఇప్పటికే నియోజ వర్గంలో జాబ్ మేళా ఏర్పాటు చేసి సుమారు 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపా రు. రాబోయే రోజుల్లో పుట్టపర్తి నియోజక వర్గం లోనే 25 వేల ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసు కుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యా భివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని, జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు మంచి వేదికలుగా నిలుస్తు న్నాయని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దే శ్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం అన్నా రు. యువతీ యువ కులు ఆయా వృత్తుల్లో నైపుణ్యం సాధించి మంచి ఉద్యోగం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారి హరికృష్ణ ,కెనరా బ్యాంకు సహకారం తో నైపుణ్య శిక్షణ సంస్థ అధికారి శాంతి ,ఎంజెపి స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి ,ఎలు బహుళ కంపెనీలు ,కూటమి ప్రజా ప్రతినిధులు ,కెనరా బ్యాంకు గ్రామీణ శిక్షణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలు



అనంతపురం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఆధ్వర్య ంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాల మహానాడు నాయకులు అన ంతపురం కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా అధ్యక్షులుసుగ మంచి శ్రీనివాసులుమాట్లాడుతూ దాదా పుగా ఆర్డిటి సంస్థ 60 సంవత్స రాలుగా అనంతపురం, సత్య జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ లో విద్య, వైద్యం, క్రీడలు, రైతులకు, వికలాంగులకు, లక్షల మందికిసేవలు అందిస్తుంద నికొని యాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మెస్ ఐ వి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్,సామాజిక న్యాయ ఉద్యమ వేదిక డాక్టర్ దాసరి ఆదినారాయణ,జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజనేయులు, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్య దర్శి చియేడు రాము,మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు సాకే శ్రీదేవి,సీనియర్ మాల మహానాడు నాయకుడు దాసరి గోవిందు, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి విజయకుమార్, అనంతపురం నగరఉ పాధ్యక్షులు సురేంద్ర,నగర ప్రధాన కార్యదర్శి వల్లూరి బాబు, నగర కార్యదర్శి సలవాది జయరాం,నగర కోశాధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో విద్యార్థిని ఆత్మహత్య


విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి, జూన్ 19 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో నివాసం ఉండే అఫ్రిన్ (19) అనే విద్యార్థిని శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. చాంద్ అలి యాస్ గోరే, ఖైరన్‌బి లకుమార్తె అయిన అఫ్రిన్ ఇటీవల స్థానికంగా ఇంట ర్మీడియట్ పూర్తిచేసుకుని గుంతకల్లులో ఓ ప్రైవేట్ కళా శాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువు తోంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. తండ్రి ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో ఉంటుం డగా, తల్లి ఓ గార్మెం ట్స్ యూనిట్‌లో పనికి వెళ్ళేది. తల్లికి కుమార్తె అఫ్రిన్ మధ్య నిత్యం గొడవ జరుగుతూ ఉండేదని స్థానికులు చెబుతున్నారు. అఫ్రిన్ సెల్ ఫోన్ పాస్వర్డ్ సైతం ఎవరో మార్చారని వారు అంటున్నారు. ఆమె మరణం పట్ల స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అర్బన్ సిఐ రామారావు తెలిపారు. అఫ్రిన్ మరణానికి కారణాలు పోస్టుమార్టం రిపోర్ట్‌లో వాస్తవాలు తెలుస్తాయని సిఐ తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తును చేపట్టామని ఆయన వివరించారు.

# అంతఃరాష్ట్ర గజదొంగతోపాటు మరో ముగ్గురు దొంగలు అరెస్టు...!

## 25 ఏళ్లుగా చోరీలకు పాల్పడుతున్న దొంగను పట్టుకుని బంగారు స్వాధీనం - 16 కేసులలో రూ.14.50 లక్షలు విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం - నగలు, సెల్ఫోన్లు, ఆటో స్వాధీనం


దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న ఆటో, బంగారు ఆభరణాలు, సెల్ఫోన్లు, నగదు


దొంగల అరెస్టు చూపుతున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సీఐలు ప్రభాకర్, రెడ్డెప్పలు

ధర్మవరం,జూన్ 19,ప్రభాతవార్త

తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర గజదొంగతో పాటు మరో ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దొంగలను అరెస్టు చూపించారు. అనంతరం వన్ టౌన్ సీఐ రెడ్డెప్ప, రూరల్ సీఐ ప్రభాకర్లతో కలిసి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దొంగతనాల వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మహాత్మాగాంధీ కాలనీకి చెందిన మల్లెల వీరాంజనేయులు అలియాస్ వడ్డె రామంజినేయులు గత 25 ఏళ్లుగా చోరీలు చేస్తూ జీవిస్తున్నాడు. అదే కాల నీకి చెందిన సాకే నరసింహులు, దేవర కొండ విజయ్, గుజ్జల నారా యణమ్మలు ఒక ముఠాగా ఏర్పడి రాత్రివేళల్లో జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకునేవారు. ముం దుగా ద్విచక్ర వాహనంలో రెక్కి నిర్వహించి తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకునేవారు. అర్ధరాత్రి 1గంట నుంచి 3గంటల మధ్యలో తాళాలు లేదా తలుపులు ధ్వంసం చేసి ఇళ్లలోకి ప్రవేశించి బంగారం, వెండి ఆభరణాలు, నగదు తదితర విలువైన వస్తువులను దొంగతనం చేసేవారు. దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి నగదుగా మార్చుకునేవారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ప్రత్యేక నిఘాతో దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒకఆటో, రూ.14.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకు న్నామని, ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన రూ. 17లక్షల విలువైన 13. తులాల బంగారు నగల రసీదులు, దొంగతనా నికి ఉపయోగించిన ఆయు ధాలు, నాలుగు సెల్ఫోన్లు, రూ.22వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ప్రధాన నిందితుడు అంతఃరాష్ట్ర దొంగ. ..ప్రధాన నిందితుడు మల్లెల వీరాంజనేయులుపై వివిధ పోలీస్ష్టే షన్లలో ఆస్తి సంబంధిత కేసులు నమోదయ్యాయి. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ నెం.749 కొనసాగుతోంది. గత 25 సంవత్సరాలుగా పాత నేరస్తులతో సంబంధాలు కొనసాగిస్తూ చోరీలకు పాల్పడుతున్న దొంగపై వన్ టౌన్, టూ టౌన్, రూరల్, కదిరి, ములకల చెరువు, ఎస్పీ కుంట, అనం తపురం వన్ టౌన్, టూ టౌన్, అనంతపురం రూరల్, కడప, పులివెందుల, రాయ చోటి, ఆంధ్రప్రదేశ్లోని ఒంగోలు, కర్ణాటక రాష్ట్రంలోని మధుగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడని. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మొత్తం 30 నుంచి 40 కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. సాకే నరసింహులుపై రౌడీషీట్ ఉందన్నారు. త్వరలో వీరిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి ఎస్పీ దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. ఇంటి తలుపులు, కిటికీలకు ఐరన్ గ్రిల్స్ వేయించుకోవాలని, అలారం వ్యవ స్థలు అమర్చుకోవాలని సూచించారు. ప్రయాణాలు, కుటుంబ కార్యక్రమాలకు వెళ్లే సమయంలో సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎలాచ్ ఎంఎస్) వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్ద కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా చూస్తా మన్నారు. వేరే ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇంట్లోని నగదు, ఆభరణాలు సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని సూచించారు. దొంగలను పట్టుకున్న పోలీసులకు ప్రశంసలు....వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన రూరల్ సీఐ ప్రభాకర్, వన్ టౌన్ సీఐ రెడ్డెప్ప, ఎస్ఐలు రాజశేఖర్, ఉమాదేవి, వీరేష్, క్రైమ్ సీసీఎస్, ఎస్ఓజీటీ సిబ్బంది, ప్రత్యేక బృంద సభ్యులను ఎస్పీ అభినందించారు.

# జూలై 1న గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యట్ట రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మరియు ఎస్పీ పీ.జగదీష్


అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

అనంతపురము కలెక్టరేట్ జూన్ 19 ప్రభాతవార్త

జూలై 1న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురములోని జ్ఞాన సీమ ప్రాంగణంలో నిర్వహించనున్న విశ్వవిద్యాలయ తొలి స్నాతకోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అనంతపురము ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ఎ. కోరి తో కలిసి, సెంట్రల్ యూనివర్సిటీని శుక్రవారం సాయంత్రం సందర్శించి ఏర్పాట్లపై స్థల పరిశీలన చేసి అధికారులతో సమీక్షించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దిశా నిర్దేశం చేశారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ ఐదు హెలిప్యాడ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, జియో కోఆర్డినేట్లు సత్వరమే పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్నాతకోత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి పలు అంశాలపై సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, తదితర అధికారులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ చర్చించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీ రహదారి, సమీప ప్రదేశంలోని అంశాలపై చర్చించారు. యూనివర్సిటీ అవసరాలకు సరిపడా నీరు సరఫరా కొరకు ఆర్.డబ్ల్యు.ఎస్ అధి కారులు ప్రత్యామ్నాయ మార్గ ంగా బోర్ వెల్ డ్రిల్లింగ్ కొరకు ప్రతిపా దనలు సత్వరమే సిద్ధం చేయా లని అన్నారు. ఈ కార్యక్ర మం లో అనంతపురము ఇంచార్జి ఆర్డీఓ రామ్మోహన్, రూరల్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీ సిఎల్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యు ఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి బుక్కరా యసముద్రం తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభలు జరుపుకునే అర్హత కూటమి ప్రభుత్వానికి లేదు..!

## - రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీపట్ల ప్రజల్లో సానుకూలత పెరుగుతోంది - 2 సంవత్సరాల కూటమి పాలనపై జరిగిన నిరసన ప్రదర్శనలే నిదర్శనం - విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి రెండేళ్ల పాలనపై విజయోత్సవ సభలు నిర్వహించుకునే అర్హత ఎక్కడుందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శిం చారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పా టు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో యువత, మహిళలు, విద్యార్థులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్నారు. విజయోత్సవ సభలకు డబ్బులిచ్చి జనాన్ని తోలుకొంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీపట్ల రాష్ట్ర వ్యాప్తంగా సానుకూలత రోజు రోజుకు పెరుగుతోందని కూటమి ప్రభుత్వ 2 సంవత్సరాల పాలనపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు రెండేళ్ల పాలన వెన్నుపోటుపై నిర్వహించిన నిరసన ప్రదర్శనల్లో లక్షలాది మంది స్వచ్ఛందంగా పాల్గొనడం ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి పాలకులు ఎక్కడ సభలు, సమావేశాలు నిర్వహించినా హామీలు ఎంతలోపు నెరవేర్చుతామో చెప్పడం మానుకొని జగన్‌ను వ్యక్తిగతంగా దూషించి క్రిమినల్‌గా ముద్రవేసి వైఎస్సార్‌సీపీను గొడ్డలి పార్టీగా చిత్రీకరించడానికి విఫల ప్రయత్నం చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీను కూటమి ప్రభుత్వం అభాసుపాలు చేసిందని స్పోర్ట్స్ కోటా పేరుతో పరీక్షలు రాయని వారికి ఉద్యోగాలు అమ్ముకుందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం సచివాల యాల ఉద్యోగాలు, అబ్కాస్ కింద అవుట్ సోర్సింగ్ కింద అర్హతతోనే పారదర్శకంగా భర్తీ చేసిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలేకపోగా ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం సైతం దక్కడం లేదన్నారు. పార్టీ జోనల్ అధి కార ప్రతినిధి కె.వి.రమణ మాట్లా డుతూ సాగునీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర మంత్రులు అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా అధికారి ప్రతినిధి సి.పి.వీరన్న మాట్లాడుతూ సర్ ఇంటింటి సర్వేలో కొందరు బీఎల్‌వోలు అధికార టీడీపీకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోకపోతే తాము ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జోనల్ అధికార ప్రతినిధి కె.వి.రమణ, జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పార్టీ మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గందోడి మారేష్, సీనియర్ నాయకులు చిన్న భీమా తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్-2026

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్డులో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ. ఆధ్వర్యంలో ఐ.టి.ఐ ప్రాంగణంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ జూన్-2026ను ఈ నెల 22న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ, అనంతపురం ప్రిన్సిపాల్, కన్వీనర్ పి.రాయపు రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందు లో వివిధ ఐటిఐ ట్రేడ్లలో ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్న మొదటి/రెండవ ట్రేడ్ కోర్సుల ట్రైనీలకు, ఇప్పటికే ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వివిధ ప్రముఖ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు హాజరై అప్రెంటిస్/ ఉద్యోగ అవకాశాలు, ఫైనల్ ఇయర్ అభ్యర్థులకు ముందస్తు ఉద్యోగ ఆఫర్ లెటర్లను అందజేయనున్నారన్నారు. అభ్యర్థులు 10వ తరగతి, ఐ.టి.ఐ మార్కుల మెమోలు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్బుక్, రెం డు ఫోటోలు తదితర ధృవపత్రాల మూడు సెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్, కన్వీనర్ పి.రాయపు రెడ్డి అందులో పేర్కొన్నారు.